
# కాదు సుమా కల కాదు సుమా!

చెళ్ళపిళ్ళ మూర్తి



ఒక ప్రేమ జంట పవిత్రంగా ప్రేమించుకుని వలపుల తొలి ముద్దు తొలిరేయి అనుభవం చందమామపై పొందాలని విడిపోయారు.

***

పారిజాత పరిమళాలూ వెన్నెలా కలసి జల్లుజల్లుగా కరుస్తున్న చల్లని వేళ తెల్ల వారు ఝామున,పెరట్లో జామ చెట్టు కొమ్మకి కట్టిన ఉయ్యాలలో వయ్యారంగా ఊగుతున్నారు కొందరు కన్నెపిల్లలు. వెన్నెల అట్లతద్ది నోము నోచుకోవాలని వాళ్ళంతా శశి యింటికే వచ్చారు.

''ఒసేయ్ శశీ, సుమా అందరూ రండర్రా ఉట్టికింద ముద్ద తిని తరువాత ఆడుకుందురు గాని'' శశి వాళ్ళమ్మ అన్నపూర్ణమ్మ కేకవేశారు.

బంగారు లేడి పిల్లల్లా గెంతులు వేస్తూ వాళ్లంతా ఆవిడ చుట్టూ చేరి, సాంప్రదాయబద్ధంగా అన్నపూర్ణమ్మ గారు వడ్డించిన ఆహార పదార్థాలు వడివడిగా తిని కన్నె వయసు ఊహల్లో తియ్యదనాన్ని వెన్నెలలో ఉయ్యాలలూగుతూ జీర్ణించుకోవాలని తూనీగల్లా పెరట్లోకి పారిపోయారు.

సుకుమారమైన అరచేతులతో ఊయలతాళ్ళు గట్టిగా పట్టుకొని జోరుగా ఊగడం చేత, వికసించిన మందారంలా ఎర్రగా పండిన వారి గోరింటాకు అరచేతులు మరింత ఎర్రగా మారాయి ఉదయిస్తున్న తూరుపులా!

ఆ ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ వాళ్ళంతా స్నేహితుల ఇళ్ళకు తిరిగి మళ్ళీ శశి యింటికే వచ్చారు.

''అమ్మా అన్నపూర్ణమ్మా... ఆకలేస్తోందే అన్నం తినేస్తానే'' అల్లరి చేస్తున్నట్టు అంది శశి.

ఆవిడ లెంపలేసుకుంటూ ''తప్పే అలా అనకూడదు మనసులో కూడా ఆ భావం రాకూడదు. పూజ చేసి, చంద్రోదయం చూసి, అన్నం కాదు అట్లు తినాలి లేకుంటే నీకే ముసిలి మొగుడొస్తాడు వీళ్ళందరికీ అందాల చందమామ లాంటి మంచి మొగుళ్ళొస్తారు'' ఆచారం అడుగు దాటని ఆ యిల్లాలు సాంప్రదాయపు కథ చెప్పారు. తోటి పిల్లలు కిలకిలా నవ్వారు.

ఒక చేత్తో సీతాఫలాల బ్యాగు, మరో చేత్తో క్రికెట్ బ్యాటు పట్టుకొని ఇంట్లోకొచ్చిన బుజ్జిగాడు ''పోన్లే అత్తా అది ఆకలంటోందిగా తినేయనీ శశికభ్యంతరం లేకుంటే సచిన్‌లా నేనెడ్జస్టాతా వ్రతం చెడ్డా ఫలం దక్కుతుందిలే.''

''ఈ ఫలాలు కాదురా నోము ఫలం దక్కాలి. మీ అన్న యిప్పట్లో రాడా? శశికేవో అమెరికాలో గ్రహాలంటూ తిరుగుతున్నాట్ట? నువ్వేంట్రా శనిగ్రహంలా దీని వ్రతం చెడగొట్టడానికి వచ్చావా ఏవిటి? పో

వెధవా మీ యింటికి'' అన్నారు అన్నపూర్ణమ్మగారు బుజ్జిగాడ్ని వాళ్ళన్నమీద కోపంతో.

బుజ్జిగాడు బ్యాట్ ఒకసారి పైకెత్తి ''ఏదో రంగంలో అద్భుతాలు సృష్టించడం గొప్పగాని, ఈ ఇరవై ఒకటో శతాబ్దం లో కూడా యింకా చంద్రుడూ దేవుడూ అంటూ వ్రతాలేంటత్తా? 1969లోనే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలు మోపేస్తే'' గొప్పగా అన్నాడు.

''నీ కాలు విరగొట్తాను ఆవేం అప్రాచ్యపు పాపపు మాటల్రా? దేవుడు లేడంటావా ఏం'' అన్నారు వాడ్ని బెదిరిస్తూ అన్నపూర్ణమ్మగారు.

శశి ఈలోగా ఒకపండుతిని నవ్వుతూ ''వాడు దేవుడు లేడు అనలేదమ్మా గ్రహాలు దేవుళ్ళు కాదు అంటున్నాడు. కదురా బుజ్జీ'' అంది ఓ టేబుల్‌పై కూర్చొని కాళ్ళాడిస్తూ.

సైన్స్ విజ్ఞానంతో శశి బుజ్జిగాడు, సంప్రదాయ సిద్ధాంతంతో అన్నపూర్ణమ్మగారు కాసేపు వాగ్యుద్ధానంతరం

''రారా బుజ్జీ, వాదనల వల్ల సమస్యల పరిష్కారం అసాధ్యంగాని, మనం క్రికెట్ ఆడుకుందాం'' అంటూ శశి, మిగతా స్నేహితురాళ్ళతో కలసి ఇంటిముందు లాన్‌లోకి పరుగు తీశారు.

వెళుతున్న వాళ్ళవైపు చూస్తూ శశి నుద్దేశించి ''అమ్మో అమ్మో వాడితో మీకు ఆటలేంటే, పొద్దల్లా పోయి ఏదెబ్బో తగిలించుకుంటే వ్రతం ఎలా పూర్తి చేస్తావ్? కిందటేడాది ఏదో ఆటంకం వచ్చి వ్రతం చెడింది. ఇహ ఈ చాంద్రాయణ వ్రతం పూర్తయ్యేనా? పూర్తయితే గాని నీ పెళ్ళి చెయ్యనన్న నియమం ఏంకా వాలి''. ఆందోళన అపనమ్మకం మిళితమైన స్వరంతో అన్నపూర్ణమ్మగారు అన్నారు. వాళ్ళు వెళ్ళిపోయినా కూడా.

గడియారం ఆరుగంటలు కొట్టింది 'తథాస్తు' అన్నట్టు మొదటి బంతినే సిక్స్ కొట్టబోయిన బుజ్జిగాడు గురి తప్పడంతో బాలొచ్చి శశి నుదిటిపై బలంగా తగిలింది.

నర్సింగ్‌హోమ్‌లో కళ్ళు తెరిచింది శశి. అన్నపూర్ణమ్మగారు చాలా భయపడ్డారు గాని, ప్రమాదం ఏమీ లేదన్నారు డాక్టర్. అందరూ హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అందరిని నవ్వించాలని బుజ్జిగాడు ''గాయం చిన్నదే శశీ, కానీ మచ్చమాత్రం మిగిలిపోతుంది. చంద్రబింబంలాంటి నీ మొహాన్ని అత్తవారింట్లో అద్దం చూసుకున్నప్పుడల్లా (చిన్నదగ్గు) నే గుర్తొస్తాను కదూ పారూ సారీ శశీ'' అంటూ దేవదాస్ డైలాగ్ చెప్పాడు. అందరూ హాయిగా నవ్వుకున్నారు. ఇక్కడ వాతావరణం తేలికైనసమయంలో

అమెరికాలో 'నాసా' అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుండి టెలిస్కోప్‌తో చంద్రగ్రహాన్ని పరిశీలిస్తున్నాడు భారతీయ శాస్త్రవేత్త రవికాంత్.

స్టార్టింగ్ పాయింట్ నుండి చూస్తే చంద్రుడిపై విశాలమైన మైదానాలు, లోతైనబిలాలు, ఎవరెస్ట్ శిఖరం కంటే 1, 812 మీటర్లు ఎత్తు కలిగిన లిబ్నిటీజ్ పర్వతాలు కలసి అందని మరీచికలా ఊరిస్తూ కనిపిస్తున్నాయి.

నిండైన పరువాలతో లేడిపిల్లలా హుషారుగా వుండే శశి, రవికాంత్ మస్తిష్కంలో క్షణంలో వెయ్యో వంతు కదలాడినా కర్తవ్యం దాన్ని జయించింది. అంతే స్కోప్ లెన్స్‌ని మరికాస్త అడ్జస్ట్ చేశాడు.

''కంగ్రాట్యులేషన్స్ మిస్టర్ రవికాంత్'' అనే మాటలకి అటువైపు తలతిప్పి చూశాడు రవికాంత్ వాళ్ల చీఫ్ వస్తున్నారు. అందరూ లేచి నిల్చున్నారు.

''ఎనీ గుడ్ న్యూస్ సర్'' వినయంగా అన్నాడు రవికాంత్.

''యస్ మిస్టర్ రవికాంత్'' అని షేక్‌హ్యాండ్ యిచ్చి గంభీరంగా చెప్పడం ప్రారంభించారు.

''చంద్రమండలంపై ప్రతికూల వాతావరణం, మానవ జీవనానికి అనుకూల వాతావరణంగా మార్పు చెందించడానికి అహోరాత్రులు శ్రమించిన మీ శాస్త్రవేత్తల విశిష్టమైన పరిశోధనల కృషి పలితంగా, చంద్రమండలంలో పెద్ద ఎత్తున ప్రాణవాయువు ఉత్పత్తి చేసే భారీ కార్మగారాలు, వసతి గృహాలు నిర్మించేందుకు 'నాసా' అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందుకు చాలా సంపన్న దేశాలు సహాయం అందించాయి. విశ్వమానవ సౌభ్రాతృత్వంతో మానవుడు సాధించబోయే మరో ఘనవిజయ సౌధానికి పునాది రాయి చంద్రమండలంలో వేసేందుకు మీ బృందాన్ని సెలెక్ట్ చేశారు. ఆ బృందానికి'' ఆగి అందరి వంక ఒకసారి చూశారు.

అందరి పెదవులపై నెలవంక లా విజయదరహసం. ''ఆ బృందానికి రవికాంత్‌ని నాయకుడిగా నిర్ణయించడం జరిగింది'' అన్నారు. అందరూ పెద్దగా హర్షధ్వానాలు చేశారు. ఒకర్నొకరు అభినందించుకున్నారు. మళ్ళీ నిశ్శబ్దం.

''అతి త్వరలో మీ బృందం చంద్రమండలానికి ప్రయాణం బీరడీ గుడ్‌లక్'' అని అందరిని అభినందించి చీఫ్ వెళ్ళిపోయారు.

ఆగమేఘాలమీద ఈ వార్త ప్రపంచంలో అన్ని వార్తా సంస్థలకి అంది రవికాంత్‌ని వేయినోళ్ళ పొగిడి ఆకాశానికెత్తేశాయి 'భరతమాత ముద్దుబిడ్డ' అంటూ చాలా ప్రముఖ పత్రికలు ఎడిటోరియల్స్ వ్రాశాయి అద్భుతంగా. యావత్ ప్రపంచం పులకరించిపోయింది.

''పుడమి తల్లికి పురిటి నొప్పులు కొత్తసృష్టిని స్ఫురించాయి శ్రీశ్రీ అన్నట్టుగా.

టి.వి. మీడియాల సందడే సందడి టి.వి. చూస్తూ వార్తా పత్రికలు చదువుతూన్న శశి సంబరం అంబరాన్ని తాకి ఆనంద భాష్పాలు వర్షించాయి. ఆనందం అర్ణవమైన వేళ సంతోషాన్ని స్నేహితులతో పంచుకోవాలని శశి

''అమ్మా నేను సుమా వాళ్ళింటికి వెళ్ళొస్తా''

అంటూ పోర్టికోలో వున్న కారు స్టార్ట్‌చేసి స్నేహితురాలి యింటి ముందు ఆపింది.


పచ్చని లాన్‌లో ముద్దబంతి పువ్వులా సుమ కూర్చున్న తీరు చూస్తే చాలా సేపట్నుంచి అలాగే కూర్చుంది అని తెలుస్తుంది. వెనుకగా వెళ్ళి కళ్ళు మూద్దాం అనుకుంది శశి. లాన్‌లో మెత్తగా అడుగులు వేస్తోంది. ఆ అడుగుల సడి నా కెరుకే అన్నట్లు సుమ శశి వైపు తిరిగి చూసి ఆహ్వానించింది. ఇద్దరూ లాన్‌లో కుర్చీల్లో కూర్చున్నాక శశి అంది.


''ఏంటే అంత దీర్ఘాలోచనలో వున్నావ్? ఎంతో హుషారుగా నేనొస్తే అంత డల్‌గా వున్నావేంటే! నాతో పి.జి. చదవక పెళ్ళి చేసుకున్నావ్. ఇంతకీ మీ శ్రీవారు ఏమంటారు? ఏరీ? ఇంట్లోవున్నారా? పద లోపలికి వెళదాం'' అంది శశి ఉత్సాహంగా. సుమ శ్రీవారి ముచ్చట్లు తెలుసుకోవాలని.

''ఆఁ ఆహా వద్దు ఇక్కడే వుందాం ఆయన బిజినెస్ పనిమీద బయటకి వెళ్ళారు'' అన్యమనస్కంగా అంది సుమ.

శశి, సుమచేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ


ఉత్తర భారతావని విహార యాత్రలు
పుణ్యక్షేత్రాల దర్శనం


Taj Mahal, Agra


Badrinath

*Fare includes room sharing Accommodation, Transport, Veg. Food and Guide Services. We are running LFC. / L.T.C. Tours. All tours are by Super Deluxe Buses starting from our New Delhi Office.

ఢిల్లీలో అసలైన తెలుగు భోజనం

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల హోటల్ సదరన్‌లో బస చేయండి. రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి / కామత్ రెస్టారెంట్లలో లభించును.

We arrange economy flight tickets.

- Car Rental A.C. / Non A.C. - Coaches on Hire 12 / 18 / 25 / 35 / 45 Seater

Our Offices : Mumbai : 2432 6895 Bangalore : 2226 2633 Chennai : 2538 5253 Hyderabad : 2331 8866 Vijayawada : 257 6624

| PACKAGE TOURS | Frequency | Fare: Rs. |
|---|---|---|
| 1. Delhi - Mussoorie - Haridwar - Rishikesh - Lakshman Jhoola - Delhi | Tue. / Fri. | 1,500/- |
| 2. Delhi - Jaipur - Agra - Mathura - Delhi (By Volvo Coach with A.C. Room Accommodation at Jaipur) | Mon. / Wed. / Fri. | 2,100/- |
| 3. Delhi - Shimla - Kullu - Manali - Rohtang pass - Chandigarh - Kurukshetra - Delhi (Non A.C. Coach) (by Volvo Coach, A.C. / Non A.C. Room Accommodation) | → Fri.<br>→ Thu. | 5,000/-<br>7,900/-* |
| 4. Delhi - Badrinath - Kedarnath - Delhi with Twin Sharing Accommodation | Mon. / Fri. → | 5,000/-*<br>6,500/-* |
| 5. Delhi - Badrinath - Kedarnath - Gangotri - Yamunotri - Delhi with Twin Sharing Accommodation | 1st & 3rd Fri. → | 8,000/-*<br>10,500/-* |

SOUTHERN TRAVELS PVT. LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India) since 36 years

ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ



Stay at HOTEL SOUTHERN, While in NEW DELHI

Head Off.: 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-110 005
Ph: 2572 2210(10 Lines), 2573 9508, Fax: 011-2575 1308
e-mail: southerntravelsindia@vsnl.com website: www.southerntravelsindia.com

Branch Off.: A-5, Pavan Palace, Opp. TSR Complex, Dwarakanagar, Vizag-530 016.
Ph: 274 5565 / 254 1099, Mobile: 98481 52663, E-mail: southernvizag@eth.net

Impact Advertising

''సుమా నీకేమీ అభ్యంతరం లేకపోతే నాతో నిజం చెప్పు నువ్వేదో దాస్తూ వ్యధ చెందుతున్నావని నీ ముఖం చూస్తే ఎవరికైనా తెలుస్తుంది'' అని ఆమె చేతుల్ని స్పృశించింది ఆప్యాయంగా.

ఆ చల్లని స్పర్శకి సుమ కళ్ళల్లో మబ్బులు కరిగి జలజలా రాలాయి శశి చేతులపై.

శశి దిగ్భ్రమగా చూస్తూ ''ఏయ్ సుమా ఏంటైందే? ఛ...ఛ ఆ కన్నీరేంటి? అం అసలేం జరిగింది? ఊ చెప్పు'' అంది స్నేహితురాల్ని ఓదార్చుతూ.

అందుకు సమాధానంగా ఒక సుందరాంగి భుజాన్ని ఆసరాగా పట్టుకుని తూలుతూ ఇంట్లోంచి బయటికి వేంచేస్తున్నారు సుమ శ్రీవారు.

''నా నోము ఫలమా వీడే'' అని సుమ కన్నీటికి భాష్యం చెబుతున్నట్లుంది ఆ సీన్.

''రా...ర్రామయ్య... మా మా డమ్ గార్ని ఇంటి దగ్గర దిం...షి...రా!'' అన్నారు 'రా' తాగిన శ్రీవారు వారి కారు డ్రైవర్ని ఉద్దేశించి.



ఆమె మోము అతని అరచేతులతో పొదవి పట్టుకుంటే జరిగింది అధరమధనం. ఫలితం అధరామృతోద్భవం. అనుభవం అధరామృతాల మధురానుభూతి. భావం 'పురుష'ని అణువణువులోని 'అ...ద్భు...తం' అన్న మాట 'ప్రకృతి' లో ప్రతిధ్వనించింది.

సిగరెట్ లాస్ట్‌పఫ్ గట్టిగా లాగి శేషాన్ని విసిరేస్తూ ''బై...డా...ర్లిం..గ్'' అంటూ శ్రీవారి పెదవులపై ఓ కిస్ యిచ్చింది సుందరాంగి కొసమెరుపులా.

''అం...అ..బ్బం... నువ్వు ము...ముద్దు పెట్టుకుంటే.. మాఫియా ఇంజెక్షన్ తీసుకున్నంత కిక్ వచ్చింది డియర్, బై'' అన్నారు గమ్మత్తుగా శ్రీవారు.

సుంద'రాంగి'ని ఎక్కించుకుని కారు మెయిన్ గేట్‌లో నుంచి దూసుకు పోయింది. శశి జుగుప్సగా చూస్తోంది అటువైపే తడబడే అడుగులతో శ్రీవారు, సుమ శశిల వైపు వస్తున్నారు.

దగ్గరగా వచ్చి ''శ...షి...'' అని ఏదో చెప్పబోయారు కాని అప్పటికే శ్రీవారి ఇంద్రియాలు నిగ్రహం కోల్పోయి విగ్రహంలా లాన్‌లో 'దబ్' అని శబ్దం అయేలా పడిపోయారు.

సంస్కారం, వివేకం గల శశి నిశ్శబ్దంగా అక్కడ్నుంచి కదలి కారెక్కి యిల్లు చేరింది.

విషాద వదనంతో వచ్చినకూతుర్ని చూసి ''శశి ఏమైందే? అలా వున్నావ్'' కంగారుగా తల్లి ప్రశ్న.

''నాకేం కాలేదమ్మా...! సుమ జీవితమే నాశనం అయింది అన్నది నిజం. ఎప్పుడూ మనింట్లోనే నిష్టగా నోములు నోచుకునేది దాని ఫలం యింత చేదుగా దారుణంగా వుండేటమ్మా?'' అంటూ ఆమె సుమ ఇంట్లో చూసిన సంఘటన తల్లికి వివరించింది శశి. ఆ రోజు అలా విషాదంగా ముగిసింది.

చీకటి వెలుగుల కాలచక్రం ప్రగతి పథంలో ధర్మచక్రంలా కదిలింది.

ఓ అందమైన సాయంత్రం రవికాంత్ వారి కుటుంబ సభ్యులతో అన్నపూర్ణమ్మ గారింటికి వచ్చాడు. శశివాళ్ళ కుటుంబం ఆనందాశ్చర్యాలకు లోనయ్యారు.

మన్నుకి మిన్నుకి కన్నులు విందుచేసే శుభసమయం.

''బావొస్తాడు నన్ను పెళ్ళి చేసుకుని చంద్ర మండలం తీసుకువెడతాడు అని శశి రోజూ నాతో అంటూంటే నాకేమో భయం వేసేది. వీళ్ళు భూమ్మీదే లేకపోతే ఎలాగా. అని అదిగాకొ' అంటూ యింకా చెప్పబోతున్న అన్నపూర్ణమ్మగారి మాటలకి బుజ్జిగాడు అడ్డొచ్చి.

''వీళ్ళు భూమ్మీద వుండరని నువ్వు భయపడుతున్నావుగాని అత్తా నీకో విషయం చెప్పనా నిజానికి ఈ భూమే... ఏంటి వింటున్నావా? ఈ భూమి భూమ్మీద లేదు ఆకాశంలో గిర్రున తిరుగుతోంది'' అన్నాడు బుజ్జిగాడు అత్తని ఆటపట్టిస్తూ.

అన్నపూర్ణమ్మగారు గుండెల మీద చెయ్యివేసుకుంటూ ''నా కళ్ళుతిరిగేలా మాట్లాడకొరేయ్!'' అని వాడ్ని వారించి రవికాంత్ వైపు తలతిప్పి చూసి ''నువ్వొక్క సంవత్సరం ఆగాలిరా! దీని చంద్రాయణ వ్రతం పూర్తి కాలేదు. అది పూర్తయితేగాని పెళ్ళి చెయ్యన్న నియమం ఒకటుంది. ఏం చేస్తాం?'' అన్నారు సందిగ్ధంగా.

రవికాంత్ నవ్వుతూ సాంప్రదాయాన్ని విజ్ఞానాన్ని మేళవిస్తూ ''నేనూ కాదనను అత్తా కాని ఇప్పుడు అంత 'టైం' లేదు. అందుకే ముందు పెళ్ళి చేసుకుని, మీ నియమంలో చిన్న 'ఎమెండ్‌మెంట్' అన్నమాట, తరువాత చంద్రాయణ వ్రతాన్ని చందమామపై చేయించేస్తా'' అన్నాడు.

రవికాంత్ వాళ్ళ నాన్నగారు సందర్భోచితంగా ''చూడు చెల్లెమ్మా నేన్కొమాట చెప్పనా'' అంటూ సోఫాలో కాస్త సర్దుకుని మళ్ళీ చెప్పడం ప్రారంభించారు. ''తప్పనిసరి పరిస్థితుల్లో పారిజాతపుష్పాన్ని రుక్మిణి కిచ్చిన శ్రీకృష్ణుడు తన ముద్దుల భార్య సత్యభామ అలుక తీర్చడానికి నేరుగా ఆమెని స్వర్గానికే తీసుకువెడతాడు. అదేవిధంగా మన వాడూనూ. అయితే వీడి అష్టభార్యలు శశే. పెళ్ళికి ముందు చాంద్రాయణం తప్పలేదు. కాని కారణాలు ఏమైనప్పటికి ఆ వ్రతం చేసే అవకాశం అనుకోకుండా తప్పిపోయింది. మరి తర్కించి వాదించబోవడం లేదు. ఎందుకంటే వివాహం వాయిదా వెయ్యడం వలన అసలు ప్రయోజనం శూన్యం కాబట్టి'' కాస్త మార్పులతో జరిగే పని శుభం కాబట్టినూ. అదలా వుంచితే'' అని ఆగి ఒక్కసారి శశి రవికాంత్‌ల వైపు చూసి మళ్ళీ చెప్పారు.

''ఏవయసుకా ముచ్చటన్నారు చెల్లెమ్మా వాళ్ళిద్దరి మొహాలు చూడు. వారి మనసుల్లో తీయని కోరికలు తీరబోయే సమయం ఆసన్నమయిందని. సమయానికి ఎంత విలువుందో ఇలాంటి సమయంలోనే అది తెలుస్తుందని అనిపించటం లేదూ?'' అని ముగించారు అన్నపూర్ణమ్మగార్ని అనునయిస్తూ.

ఆయన సమయస్ఫూర్తితో చెప్పిన మాటలు వేదం చదివినట్టు వినిపించినే ప్రభావమో? లేక ఆ ప్రేమ జంట వలపుల తొలి ముద్దు చందమామపై పొందాలని చేసుకున్న బాసల బలమో? అందరి మాటలు సంభ్రమాశ్చర్యాలతో విన్న శశి స్థిరంగా అంది.

''అమ్మా! ఆచారాలు, నియమాలు చాలా విలువైనవి. కాని జీవితం అంతకంటే విలువైనది. మేం ఇన్నాళ్ళు నిరీక్షించింది ఎదురు చూస్తున్నది ఈ క్షణం కోసమే!! నేను బావకి సహకరించాలి. ఎందుకంటే పని చేసే రంగంలో ఉత్సాహం అందరికి వుండదు. ఉత్సాహం కలిగించే రంగంలో ప్రోత్సహించే వారుంటే విజయ శిఖరాలు చేరుకో గలిగే అదృష్టం కొందరు బావలాంటి వారికే వుంటుంది. అలాంటి వారిని చూసి'' ఆగి రవికాంత్ వైపు అభినందనతో చూసి ఉద్వేగంతో అంది.

''దేశం గర్విస్తుంది''.

శశి పలికిన ఆఖరి మాటవిని రవికాంత్ రోమాంచితుడై ఆమెవైపు అడ్మైరింగ్‌గా చూశాడు.

కిటికీలోంచి తొంగి చూస్తూ, వారి సంభాషణలు విని ' ఔరా' ఏమి ఈ మానవుల విజ్ఞాన కాంతులు' అని ఆశ్చర్య చకితుడై తెల్లమొహం వేసుకుని వారి కంట బడకుండా మబ్బుల తెరచాటున మొహం దాచేసుకున్నాడు వెన్నెలరేడు.

వెన్నెల భూమిపై కురుస్తున్న మల్లెలవేళ శశి రవికాంత్‌ల కళ్యాణం వైభవంగా జరుగుతూంటే ప్రకృతి పులకరించి మంచు పూల వర్షం కురిపించింది. చల్లగా ఆచంద్ర తారార్కమూ వారి ప్రేమ నిలచి వుండాలని.

***

ఆ జంట వలపుల తొలిముద్దు అనుభవం చందమామపై పొందాలని కలుసుకున్నారు.

ఆమె మోము అతని అరచేతులతో పొదవి పట్టుకుంటే జరిగింది అధరమధనం. ఫలితం అధరామృతోద్భవం. అనుభవం అధరామృతాల మధురానుభూతి. భావం 'పురుష'ని అణువణువులోని 'అ...ద్భు...తం' అన్న మాట 'ప్రకృతి' లో ప్రతిధ్వనించింది.

ఆమె కన్నుల్లో వేయి వెన్నెల వెలుగుల్ని పెదవులపై దరహాస చంద్రికల్ని చూసిన రసరమ్య స్మృతి లో అప్పుడే అధరామృతం తాగిన తియ్యని కంఠంతో అతనన్నాడు.

''కమనీయమైన నీ నవ్వుని ఏ చిత్రకారుడైనా చూస్తే మోనాలిసాని మించిన అద్భుత చిత్రం నభూతో నభవిష్యతి అన్న రీతిగా గీసి ప్రపంచపు నెంబర్‌వన్ చిత్రకారుడయ్యేవాడు'' అని ఆమెకి అప్పటికీ రససిద్ధి కలిగిన భావమో ఆ తియ్యని కాంప్లిమెంట్ ఫలమో? ఫలభారంతో భూమికి కృతజ్ఞత చెప్తున్నట్లు వొంగిన కొమ్మలా ఆమె నేత్రాలు అరమోడ్పులయ్యాయి వాటిపై మలి ముద్దు ''మ్ప్'' చిరుశబ్దం

నీహారికా నిశ్శబ్దంలో ఆ శబ్దం కోటి సుస్వరాల వంశీ నాదంలా కర్ణామృతంగా వినిపించింది ఇక్షు సముద్రంలో సరిగంగ స్నానాలాడిన అనుభూతి

ఆ అందమైన అనుభవం ఆస్వాదిస్తూ సిగ్గుతో శశి, మిగతా గ్రహాలు అటు తిరిగిపోయాయి. కాని మళ్ళీ ఆ వింత కావాలని, చూడాలని అలా తిరుగుతూనే వున్నాయి

రవి కిరణాలు పడి శశి ప్రతిఫలించగా వెన్నెల్లా అందమైన పాపాయికి జన్మనిచ్చింది

ఆ ముద్దుల పాపకి గోరు ముద్దలు తినిపిస్తూ మాతృ దేవతని చూస్తున్నంత ఆనందంగా మాతృభూమిని చూపిస్తుంటే ఆ చిన్ని పాప వింతగా భూమిని చూస్తూ తన చిట్టి చేతులతో చప్పట్లు కొడుతోంది.

చప్పట్లు తింటూ భూమ్మీద నోము నోచుకుంటున్నారు కొందరు ఆడపిల్లలు.

కాలం కొండచిలువలా సాంప్రదాయాల్ని మింగేస్తువుంటే చంద్రుడికి రాహువు పడుతోంది

ఆ రోజు అట్లతదియ.